మోడీ చేతిలో కీలుబొమ్మగా సీఈసీ

- జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి
- ఓటర్ల జాబితా మార్పులపై పూర్తి వివరాలు బహిర్గతం చేయాలి
- సిడబ్ల్యుసిలో ఎఐసిసి చీఫ్ ఖర్గే ధ్వజం



న్యూఢిల్లీ: ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ప్రధాని నరేంద్ర మోదీ చేతిలో కీలుబొమ్మగా మారారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో ఆయన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల అవకతవకలకు ప్రధాని మోదీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని కోరారు. ఎన్నికల జాబితాలో మార్పులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని బహిర్గతం చేయాలని, రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాలను సకాలంలో అందించాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఓటర్లను తొలగించే ముందు వారికి సమాచారం ఇచ్చి, అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో అక్రమాలు వెలుగుచూసిన ప్రాంతాల్లో స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని అన్నారు. సీఈసీ చర్యలు ఏకపక్షంగా ఉన్నాయని ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పేర్కొన్న నేపథ్యంలో ఆయన ఆ పదవిలో కొనసాగేందుకు అర్హత కోల్పోయారని ఖర్గే వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం క్రమంగా బలహీనపరుస్తోందని ఆరోపించారు. గతంలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓటు హక్కు కల్పించగా, ఇప్పుడు మోదీ ప్రభుత్వం 'ఓటు రద్దు' కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. పదేళ్ల క్రితం 'నోట్ల రద్దు'తో ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని, ఇప్పుడు 'ఓట్ల రద్దు'తో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఫారమ్6 నిబంధనల్లో మార్పుల ద్వారా యువతను ఓటు హక్కుకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి భారతీయుడి ఓటు హక్కును కాపాడేందుకు పార్టీ శ్రేణులు పోరాడాలని ఖర్గే పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం వీధి నుంచి పార్లమెంట్ వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

సీఈసీపై సుప్రీంలో పిల్

వచ్చే వారం విచారణ

న్యూఢిల్లీ: సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తన విధులను నిర్వర్తించకుండా అడ్డుకునేందుకు సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. అయితే ఆ పిల్‌పై వచ్చేవారం విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్ ఆ పిల్‌పై వాదనలు విననున్నది. రాజేశ్‌కుమార్‌సింగ్ ఆ పిల్‌ను దాఖలు చేశారు. అయితే అర్జెంట్‌గా వాదనలు వినాలని కోరుతూ సీనియర్ న్యాయవాది వికాశ్‌సింగ్ కోరారు. ఎన్నికల కమిషన్‌లో ఒకవేళ నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకుంటే, అప్పుడు సమస్య తీవ్రమైంది అవుతుందని సింగ్ కోర్టుకు తెలిపారు. సీఈసీ ఏకపక్షంగా తీసుకుంటున్న నిర్ణయాలను అడ్డుకోవాలని, ఆయనను సస్పెండ్ చేయాలని పిల్‌లో డిమాండ్ చేశారు.

ఈసీ ప్రధాన కార్యాలయం వద్ద వామపక్షాల నిరసన

సీఈసీ రాజీనామాకు డిమాండ్

న్యూఢిల్లీ : ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల నేతలు మంగళవారం ఈసీ ప్రధాన కార్యాలయం వద్ద నిరసన పాటించాయి. ఓటర్ల జాబితాల్లో ప్రత్యేక సమగ్ర సమీక్షపై చెలరేగిన వివాదంపై వామపక్షాలు ఈ నిరసన చేపట్టాయి. సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, బృందా కారత్, సిపిఐ నాయకులు, ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు అధ్యక్షులు నిషా సిధు, సిపిఎంఎల్ లిబరేషన్ సెంట్రల్ కమిటీ సభ్యులు సుచేతా డె, శ్వేత రాజ్, తదితరులు ఈ నిరసనల్లో పాల్గొన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని నినాదాలు చేశారు. వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జ్ఞానేశ్ కుమార్ తప్పనిసరిగా రాజీనామా చేయడం కానీ, తొలగించడం కానీ జరగాలని, ఆయనను కొనసాగిస్తే ఒప్పుకోమని బేబీ వెల్లడించారు. ఎన్నికల కమిషన్ పనితీరు, సర్ ప్రక్రియ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 2 వరకు వారం రోజుల పాటు నిరసన పాటించాలని సిపిఐఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ లిబరేషన్, ఆర్‌ఎస్‌పి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ కూడా ఒక రోజు ముందుగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ దేశం మొత్తం మీద ఆందోళనలు సాగించింది. సర్ ప్రక్రియను తక్షణం ఆపివేయాలని, ఓటర్ల జాబితాల్లోంచి పొరపాటుగా తొలగించిన ఓటర్లను వెంటనే చేర్చాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. నిరసన పాటిస్తున్న నేతలపై పోలీసులు క్రూరంగా వ్యవహరించడాన్ని నేతలు తీవ్రంగా విమర్శించారు.

ప్రధాని మోడీ విద్యార్హతలపై కేజ్రీ పిటిషన్ కొట్టివేత

అహ్మదాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్హతలకు సంబంధించిన డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ దాఖలైన పిటిషన్ వ్యవహారంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గతంలో విధించిన రూ.25 వేల జరిమానాను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన అప్పీల్‌ను హైకోర్టు మంగళవారం కొట్టివేస్తూ, జరిమానాను చెల్లించవలసిందేనని స్పష్టం చేసింది. గుజరాత్ విశ్వవిద్యాలయం మోదీ డిగ్రీ వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద వెల్లడించాలంటూ కేంద్ర సమాచార కమిషన్ గతంలో ఇచ్చిన ఆదేశాలను 2023లో హైకోర్టు సింగిల్ జడ్జి ధర్మాసనం కొట్టివేసింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన అప్పీల్‌పై ప్రధాన న్యాయమూర్తి సునీతా అగర్వాల్, జస్టిస్ డి.ఎన్.రాయ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి తాజాగా తీర్పు వెలువరించింది.

బంగ్లాదేశ్‌కు పాక్ షాక్

రష్యా అణు ఇంధన విమానానికి అనుమతి నిరాకరణ

ఇస్లామాబాద్: బంగ్లాదేశ్‌లోని రూప్పూర్ అణువిద్యుత్ కేంద్రానికి రష్యా నుంచి అణు ఇంధనాన్ని తీసుకెళ్లాల్సిన విమానానికి పాకిస్థాన్ తన గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు అనుమతి ఇవ్వలేదు. దీంతో 2026 సెప్టెంబర్ 24న జరగాల్సిన తొలి సరకు రవాణా వాయిదా పడింది. బంగ్లాదేశ్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న తీవ్ర విద్యుత్ సంక్షోభం నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. రూప్పూర్ అణు విద్యుత్ ప్రాజెక్టును రష్యా ప్రభుత్వ రంగ సంస్థ రోసాటమ్ నిర్వహిస్తోంది. బంగ్లాదేశ్‌కు యురేనియం సరఫరా బాధ్యత కూడా ఆ సంస్థదే. రష్యా నుంచి బయలుదేరే విమానం అజర్‌బైజాన్, కజకిస్థాన్, పాకిస్థాన్, భారత్ మీదుగా ప్రయాణించి ఢాకా చేరాల్సి ఉంది. పాకిస్థాన్ అనుమతి ఇవ్వలేదని బంగ్లాదేశ్ శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి ఫకీర్ మహబూబ్ అనామ్ ధ్రువీకరించారు. అయితే అనుమతి ఎందుకు నిరాకరించారో ఇస్లామాబాద్ నుంచి తమకు స్పష్టమైన కారణం తెలియలేదని ఆయన తెలిపారు. విమానాశ్రయంలో అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత రోసాటమ్ నుంచి గగనతల అనుమతి రాలేదన్న సమాచారం అందిందని ఆ శాఖ సంయుక్త కార్యదర్శి తౌహిదుల్ ఇస్లామ్ చెప్పారు. పాక్ హైకమిషన్ మాత్రం ఈ సంఘటనకు సాంకేతిక , విధానపరమైన సమస్యలే కారణమని పేర్కొంది.

అధికారం దక్కదని దేశాన్ని తగలబెట్టే కుట్ర

రాహుల్‌పై కేంద్ర మంత్రి గిరిరాజ్ ఆరోపణలు

నోయిడా: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ మంగళవారం తీవ్ర విమర్శలు చేశారు. అధికారం తిరిగి దక్కదనే ఉద్దేశంతో రాహుల్ దేశాన్ని తగలబెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో మార్ట్‌లో ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ముగింపు సమావేశం సందర్భంగా మీడియాతో గిరిరాజ్ సింగ్ మాట్లాడారు. ఓటరు జాబితాల అంశంలో రాహుల్ గాంధీ రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తున్నారని అన్నారు. 'గాంధీ మానసిక దివాలాకోరుతనంతో బాధపడుతున్నారు. మరో 10 సంవత్సరాలు ఆయనకు అధికారం దక్కకపోతే ఆయన కచ్చితంగా దేశం విడిచి పారిపోతారు' అని గిరిరాజ్ సింగ్ పేర్కొన్నారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను ప్రస్తావిస్తూ, సర్ ప్రక్రియలో పేర్లు తొలగించిన వారికి తమ వివరాలు సమర్పించేందుకు తిరిగి అవకాశం ఉంటుందన్న విషయం ఆయనకు తెలియదా? అని గిరిరాజ్ సింగ్ ప్రశ్నించారు.

జర్నలిస్టు రాజయ్యాడు

టోరో రాజ్యానికి నూతన అధిపతి

కంపాలా : ఉగాండాలోని టోరో సంప్రదాయ రాజ్యానికి చెందిన యువరాజు, టీవీ జర్నలిస్టు ఎడ్వర్డ్ రుకిడి న్యాబొంగో మంగళవారం రాజుగా పట్టాభిషిక్తుడయ్యారు. గత నెలలో తమ 'బాలరాజు'ను కోల్పోయిన టూరో రాజ్యంలో విస్తృత విషాదం, వారసత్వ వివాదం నెలకొన్న నేపథ్యంలో ఈ పట్టాభిషేకం జరిగింది. ఉగాండా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌లో ప్రసారకర్తగా, ఎడిటర్‌గా పనిచేసిన న్యాబొంగో, రాజనామంగా ఎడ్వర్డ్ రుకిడి న్యాబొంగోను ఎంచుకున్నారు. రాత్రిపూట ఆచారాలు నిర్వహించిన అనంతరం ఆయనను రాజభవనంలోకి తీసుకెళ్లి, మంగళవారం అనుచరులకు అధికారికంగా పరిచయం చేశారు.

ముడి బియ్యంతో గుండె పదిలం!

- కొలెస్ట్రాల్, బీపీ, షుగర్ నియంత్రణకు దోహదం
- బరువు, నడుము చుట్టుకొలత కూడా తగ్గుతాయట
- 87 క్లినికల్ ట్రయల్స్ విశ్లేషణలో వెల్లడి

మన తెలంగాణ/న్యూస్‌డెస్క్: తెల్లగా మెరిసే పాలిష్ బియ్యం కంటే ముడిబియ్యం (బ్రౌన్ రైస్), ఇతర ధాన్యాలకు కొంత చోటిస్తే గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుందని తాజా పరిశోధన చెబుతోంది. రోజువారీ ఆహారంలో రిఫైన్డ్ ధాన్యాలను తగ్గించి హోల్ గ్రెయిన్స్ తీసుకోవడం వల్ల బరువు, నడుము చుట్టుకొలతతో పాటు కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిల్లోనూ స్వల్పమైన మెరుగుదల కనిపించినట్లు వెల్లడైంది. యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురితమైన తాజా మెటాఅనాలిసిస్‌లో 87 ర్యాండమైజ్డ్ క్లినికల్ ట్రయల్స్‌కు సంబంధించిన 101 పరిశోధనా పత్రాలను విశ్లేషించారు. రోజుకు సుమారు 60 నుంచి 100 గ్రాముల వరకు హోల్ గ్రెయిన్స్ తీసుకున్న వారిలో గుండె, జీవక్రియ ఆరోగ్యానికి సంబంధించిన పలు సూచికల్లో ప్రయోజనం కనిపించింది. రోజువారీ ఆహారంలో అదనంగా 48 గ్రాముల హోల్ గ్రెయిన్స్ చేర్చినప్పుడు సగటున బరువు 0.20కిలోలు, నడుము చుట్టుకొలత 0.22 సెం.మీ. తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్, ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, సిస్టోలిక్ బీపీలోనూ స్వల్ప తగ్గుదల నమోదైంది.

హోల్ గ్రెయిన్స్ అంటే ముడిబియ్యం ఒక్కటే కాదు. ఓట్స్, బార్లీ, జొన్నలు, సజ్జలు, గోధుమలు కూడా ఈ కోవలోకే వస్తాయి. వీటిలో ధాన్యం బయటి పొర, జెర్మ్ పూర్తిగా తొలగిపోవు. అందువల్ల పీచు, ఇతర పోషకాలు ఎక్కువగా నిలిచి ఉంటాయి. అయితే తెల్లబియ్యాన్ని పూర్తిగా మానేయాలని ఈ అధ్యయనం చెప్పడం లేదు.

రోజూ తినే పాలిష్డ్ బియ్యం, ఇతర రిఫైన్డ్ ధాన్యాల్లో కొంత భాగాన్ని ముడిబియ్యం లేదా ఇతర సంపూర్ణ ధా న్యాలతో మార్చుకోవడమే ఆచరణాత్మక మార్గం. అన్నం మానేయాల్సిన పనిలేదు.. అన్నంలోనే చిన్నపాటి మార్పులు చేస్తే గుండెకు మేలు జరగొచ్చన్నదే ఈ పరిశోధన చెబుతున్న ప్రధాన విషయం.

సుప్రీంలో మూడుకి పెరగనున్న మహిళా జడ్జీల సంఖ్య

జస్టిస్ సునీతా అగర్వాల్

జస్టిస్ బివి నాగరత్న

జస్టిస్ వెంకట సుబ్రమణియన్ మోహన

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తుల సంఖ్య త్వరలో ముగ్గురికి పెరిగే అవకా శం ఉంది. సుప్రీంకోర్టు కొలీజియమ్ గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించేందుకు సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామక ప్రక్రియ గురించి తెలిసిన వ్యక్తుల ప్రకారం.. సునీతా అగర్వాల్‌తోపాటు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్ పేర్లను కూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించేందుకు సిఫారసు చేసినట్టు తెలుస్తోంది. ఈ సిఫారసులకు రాబోయే కొన్ని రోజుల్లో ఆమోదం లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఇద్దరు మహిళా న్యాయమూర్తులు ఉన్నారు. జస్టిస్ బివి నాగరత్న, 2021 ఆగ స్టు 31 నుంచి సు ప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. అలాగే జస్టిస్ వెంకట సుబ్రమణియన్ మోహన ఈ ఏడాది జూన్ 2న సుప్రీంకోర్టుకు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. జస్టిస్ అగర్వాల్ కూడా సుప్రీంకోర్టుకు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆమెతో పాటు జస్టిస్ నాగరత్నకు హైకోర్టుల్లో న్యాయమూర్తులుగా పనిచేసిన అనుభవం ఉంది. అయితే జస్టిస్ మోహన నేరుగా న్యాయవాద వృత్తి నుంచి సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందారు. ఆమె సుప్రీంకోర్టులో సీనియర్ అడ్వకేట్‌గా పనిచేశారు. జస్టిస్ నాగరత్న 2027 లో ఒక నెలకు పైగా భారత ప్రధాన న్యాయమూర్తిగా కూడా బాధ్యతలు నిర్వహించనున్నారు. న్యాయమూర్తి అగర్వాల్ 1990 డిసెంబర్‌లో న్యాయవాదిగా నమోదు అయ్యారు. 21 సంవత్సరాల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసిన తరువాత 2011 నవంబర్‌లో అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తరువాత 2013 ఆగస్టులో శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. న్యాయమూర్తి అగర్వాల్ శిక్షణ పొందిన, ధ్రువీకరణ పొందిన మధ్యవర్తి. అలాగే మధ్యవర్తిత్వం, సయోధ్య విషయంలో శిక్షణ పొందిన అలహాబాద్ హైకోర్టు తొలిబ్యాచ్‌లో ఆమె కూడా సభ్యురాలిగా ఉన్నారు.

నందిగ్రాం కాంగ్రెస్ అభ్యర్థి మిలాన్ ప్రధాన్‌కి మధ్యంతర బెయిల్

నందిగ్రాం : పశ్చిమబెంగాల్‌లో నందిగ్రాం అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి భారీ ఊరట లభించింది. జైలులో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి మిలాన్ ప్రధాన్‌కు కోల్‌కతా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో మిలాన్ తన తరఫున ఎన్నికల్లో ప్రచారం చేసుకునే అవకాశం లభించనుంది.

జస్టిస్ తీర్థాంకర్ ఘోష్ ఆధ్వర్యం లోని బెంచ్ ఆయనకు రూ.20,000 పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. 2007 లో నందిగ్రామ్‌లో జరిగిన అల్లర్ల ఘటనపై మిలాన్ ప్రధాన్‌పై కేసు నమోదైంది. చాలా కాలంగా ఈ కేసు విచారణ సాగుతోంది.

మథురలో బిజెపి చింతన్ బైఠక్

- 3,4 తేదీల్లో నిర్వహణ
- యూపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు

రామమందిరం తర్వాత మథురపై ఫోకస్

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లో బిజెపి రాజకీయ దృష్టి అయోధ్య నుంచి మథుర వైపు మళ్లుతోంది. 2027 అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న పార్టీ అక్టోబర్ 3, 4 తేదీల్లో మథురలో రెండు రోజుల కీలక వ్యూహ సమావేశం నిర్వహించనుంది. బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌధరి, యూపీ ఇన్‌ఛార్జి వినోద్ తావ్డేతో పాటు సీనియర్ నేతలు హాజరుకానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పరిస్థితి, ఎన్నికల సన్నద్ధతతో పాటు బ్రజ్ ప్రాంతంపై ప్రత్యేకంగా సమీక్ష జరపనున్నారు. మథురను సమావేశ వేదికగా ఎంచుకోవడం వెనుక ఎన్నికల వ్యూహ రచన దాగివుందని సమాచారం. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజ్ ప్రాంతంలోని 65 స్థానాల్లో 57 గెలిచిన బీజేపీ, 2022లో 53 స్థానాలకు తగ్గింది. లోక్‌సభ ఎన్నికల్లో 2019లో ఈ ప్రాంతంలోని 13 స్థానాల్లో 12 గెలవగా, 2024లో ఆ సంఖ్య 8కి పడిపోయింది. దీంతో కోల్పోయిన పట్టును తిరిగి సాధించేందుకు బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై నాయకత్వం దృష్టి పెట్టింది.

అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో మథురకు రాజకీయ ప్రాధాన్యం పెరుగుతోందని బిజెపి వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా అయోధ్య, కాశీ తరహాలో మథుర, బృందావన్‌ను ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పలుమార్లు ప్రస్తావించారు. కృష్ణ జన్మభూమికి సంబంధించిన వివాదం ప్రస్తుతం న్యాయస్థానాల పరిధిలో ఉంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ సమావేశం బ్రజ్‌లో పార్టీ సంస్థాగత బలాన్ని పెంచడం, 2027 ఎన్నికల వ్యూహాన్ని రూపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించనుంది. దీంతో యూపీ రాజకీయాల్లో అయోధ్య తర్వాత మథురకు పెరుగుతున్న ప్రాధాన్యం చర్చనీయాంశంగా మారింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
ROSAR బ్రాంచ్, నెం. 3-5-822/5, మొదటి అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్ - 500029. ఇ-మెయిల్ : vjahyd@bankofbaroda.co.in, వెబ్‌సైట్: www.bankofbaroda.com
SARFAESI యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధము-4-ఎ మరియు 2ఎ (రూల్ 9(1) నిబంధనలను చూడండి)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
[illegible]
ఇ-వేలం తేదీ: 28.10.2026
ఏవైనా వివరాలు లేదా మరిన్ని వివరాల కోసం అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్ ను ఫోన్: 040-23421635 & సెల్: 8877171915పై సంప్రదించండి మరియు బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ M/s PSB అలయన్స్ వారి వెబ్ పోర్టల్ https://BAANKNET.comలో సంప్రదించవచ్చు. ... https://BAANKNET.comలో ... https://www.bankofbaroda.bank.in/e-auction వెబ్‌సైట్ లింక్‌ను రిఫర్ చేయండి / దర్శించండి.
ప్రదేశం: హైదరాబాద్
తేది: 28.09.2026
సం/-అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్. భారతదేశం అంతటా.
అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktk.bank.in
వెబ్‌సైట్ : www.karnatakabank.bank.in
CIN : L85110KA1924PLC001128
స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన
స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.
[illegible]
ఇ-వేలము 16.11.2026 న ఉ. 11.00 గంటల నుండి ఉ. 11.20 నిమిషాల వరకు www.auctionbazaar.com పోర్టల్ ద్వారా ... 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.
తేది: 28.09.2026
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

RBL BANK
ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్ కార్యాలయం: డి.6-3-865, 4వ అంతస్తు, మై హోమ్ జాపల్లి, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500016
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 1వ లేన్, షాహూపురి, కొల్హాపూర్-416001.
SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ నోటీస్
[illegible]
ప్రదేశం: హైదరాబాద్, తేది: 30.09.2026